News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :17 | ఖమ్మం | శుక్రవారం, మార్చి 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశం
- ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదికకు ఆమోదం
- ఆర్ఆర్ఆర్ వరకు హెచ్ఎండీఏ విస్తరణ
- 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- 10,954 మంది గ్రామ పరిపాలనాధికారుల నియామకం
- నూతన పర్యాటక పాలసీకి పచ్చజెండా
- యాదగిరిగుట్టకు తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు



రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన సవరణ నివేదికను ఆమోదించింది. రాష్ట్రాన్ని కోర్, అర్బన్, రూరల్ సెక్టార్లుగా విభజించిన ప్రభుత్వం.. రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) బఫర్ (2 కి.మీ.) వరకు హెచ్ఎండీఏ ప్రాంతం పరిధిని విస్తరించింది. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీ ప్రాంత అభివృద్ధి అథారిటీ (ఎఫ్‌సీడీఏ)

వివరాలు 2లో..



# కసరత్తు షురూ

## నామినేటెడ్ పోస్టులు భర్తీకి సన్నాహాలు

## రంగంలోకి దిగిన ఏఐసీసీ కార్యదర్శులు

## గాంధీభవన్‌లో 48 మంది సీనియర్లతో భేటీ

- వన్ టు వన్ ప్రశ్నిస్తున్న ఏఐసీసీ నేతలు
- ఎమ్మెల్సీ పోస్టులకూ భారీ డిమాండ్
- మండలిలో చోటు కోసం ఢిల్లీకి విజయశాంతి?
- ఢిల్లీ వెళ్లిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి
- హాట్ టాపిక్ గా మారిన నేతల హస్తిన టూర్

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముమ్మరంగా కసరత్తు జరుగుతోంది. ఈ నెల 10వ తేదీ లోపు ఆశావహులు తమ పేర్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల గాంధీభవన్ లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తెలిపారు. ఈ నేపథ్యంలో పదేండ్లుగా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులతో ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథ్ భేటీ అవుతున్నారు.

వివరాలు 2లో..


# లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురు మృతి



ఏలూరు జిల్లా చోదిమెళ్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతిచెందారు. 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు తీవ్రంగా దెబ్బతింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి

వివరాలు 2లో..

# జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి



- క్రివి రీహ్ లో జన్మించిన జెలెన్ స్కీ
- క్రివి రీహ్ లోని ఓ హోటల్ పై రష్యా క్షిపణి దాడి
- నలుగురు మృతి... 30 మందికి గాయాలు

వివరాలు 2లో..

తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..

# రేవంత్ విమర్శలను పట్టించుకోను

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని సాధించిందన్న కిషన్ రెడ్డి
- పట్టభద్రులు రేవంత్ కు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని వ్యాఖ్య
- ఎన్నికల ఫలితాలు తమ బాధ్యతను మరింత పెంచాయన్న కేంద్ర మంత్రి



తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాన్ని సాధించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని చెప్పారు.

వివరాలు 2లో..

# విజయవాడ, విశాఖపట్నం మెట్రోలకు 100% సాయం చేయాలి

- సాధ్యమైనంత త్వరగా ఈ ప్రాజెక్టులను ఆమోదించండి
- కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఖట్టర్‌కు సీఎం చంద్రబాబు వినతి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యనగరాలైన విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి 100% ఆర్థిక వనరులు సమకూర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కోరారు. గురువారం వరుసగా రెండో రోజు ఢిల్లీ పర్యటనకు వచ్చిన ఆయన ఇక్కడ కేంద్ర మంత్రిని కలిసి, వినతిపత్రం సమర్పించారు. రెండు ప్రాజెక్టుల ప్రాధాన్యం గురించి వివరించారు. ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ఆర్థిక వృద్ధి, రాష్ట్రంలో పట్టణ రవాణా సౌకర్యాల మెరుగుదలకు ఇవి రెండూ అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులని చెప్పారు.

వివరాలు 2లో..

# నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- ఇటీవలే మన మిత్ర పేరిట వాట్సాప్ వేదిక ప్రారంభం
- తొలుత 161 రకాల సేవలతో ప్రారంభం
- ఇప్పుడా సేవల సంఖ్య మరింత పెరిగిన వైనం



పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర' దూసుకుపోతోంది. 'మన మిత్ర' పేరిట ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి

వివరాలు 2లో..

# హకీంపేట, లగచర్లలో భూసేకరణకు బ్రేక్

- నిలిపివేయాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- తదుపరి విచారణ ఏప్రిల్ 7కు వాయిదా

వివరాలు 2లో..



# ఎగుమతిదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం




- అమెరికా సుంకాల పెంపుతో నష్టం లేకుండా చూస్తాం
- ఏపీకి ఎలాంటి లోటూ లేకుండా కేంద్రం అండ
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

భారత్‌పై అమెరికా భారీగా ప్రతీకార సుంకాలను అమలు చేసినప్పటికీ మన ఎగుమతిదారుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు ఉంటాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. సుంకాల పెంపు వల్ల మనపై నష్ట ప్రభావం లేకుండా చూసే అన్ని ప్రయత్నాలూ సాగుతున్నాయని, కేంద్ర వాణిజ్య మంత్రి

వివరాలు 2లో..

# మా చెల్లి అక్రమాలకు అమ్మ అండ

- వ్యవహారమంతా షర్మిల వెనకుండి నడిపిస్తున్నారు
- ఆమెపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవు
- న్యాయం కోసమే ఈ పిటిషన్లు
- ఎన్‌సీఎల్‌టీకి నివేదించిన జగన్
- సరస్వతి పవర్‌లో వాటాల వివాదం

వివరాలు 2లో..



తల్లి విజయమ్మను ముందు పెట్టుకుని తన పంతం నెగ్గించుకోవడానికి చెల్లి షర్మిల అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)



# ఏప్రిల్ 20 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- ఎండలు ముదరడంతో ఒంటిపూట బడులు
- ఈ నెల 15 నుంచి ప్రారంభం.. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు

వివరాలు 2లో..

# నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు షురూ..!

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గా లనుంచి 48 మంది సీనియర్ నేతలను ఇవాళ గాంధీభవన్ పిలిచారు. విష్ణునాథ్ 24 మందితో , విశ్వనాథ్ 24 మందితో వన్ టు వన్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారి నుంచి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీస్తూనే పార్టీ గత, ప్రస్తుత పరిస్థితి గురించి తెలుసుకుంటున్నారు. 'పార్టీలో ఎంత కాలం నుంచి కాలం నుంచి కొనసాగుతున్నారు? .. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఏ నియోజకవర్గానికి ఇంచార్జీ గా ఉన్నారు? అక్కడ పార్టీ గెలిచిందా? ఓడిందా? .. పార్టీలో ఇప్పుడు మీరు ఏ పదవి ఆశిస్తున్నారు?' అనే ప్రశ్నలను సంధిస్తున్నారు.

వన్ టు వన్ మీటింగ్ లో ఇప్పటి వరకు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బుజ్జు,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, పలు వురు పీసీసీ ఆఫీసు బేరర్లతో ఏఐసీసీ కార్యదర్శులు మాట్లాడినట్టు సమాచారం.

**ఎమ్మెల్సీ పోస్టుల కోసం ప్రయత్నాలు**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఐదు ఎమ్మెల్సీ పోస్టులకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల10లోపు నామినేషన్లు వేయాల్సి ఉన్నందున ఆశావహులు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సినీ నటి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి ఢిల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ పెద్దల సహకారంతో ఎమ్మెల్సీగా టికెట్ పొందాలని ఆమె భావిస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది.

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాను ఎమ్మెల్సీ పదవి కోసం ఢిల్లీ వెళ్లడం లేదని, రాహుల్ గాంధీని కలిసేందుకే వెళ్తున్నానని జగ్గారెడ్డి చెబుతున్నారు. టికెట్లు ఎవరికి కేటాయించాలనే అంశంపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిన్న సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే. ఎవరికి అవకాశం కల్పిస్తారనేది ఎల్లుండి కల్లా క్లారిటీ వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- మొదటి పేజీ తరువాయి

30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర... కేవలం 50 రోజుల్లోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయిని అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేశ్ మెటా ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం తరఫున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లో మే నెలలో మిస్ వరల్డ్-2025 పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు ఎలాంటి లోటు లేకుండా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది. తెలంగాణ తొలి పర్యాటక విధానం-2025కు పచ్చజెండా ఊపింది. యాదగిరిగుట్ట ఆలయానికి స్వయం ప్రతిపత్తి కల్పించేలా ప్రత్యేక ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెవెన్యూశాఖలో 10,954 గ్రామస్థాయి పరిపాలన అధికారు(జీపీవో)ల పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు కూడా క్యాబినెట్ అనుమతించింది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మంత్రివర్గం సమావేశమైంది. సుమారు 6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.

**మంత్రివర్గ నిర్ణయాలు**

"ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని సీఎం తెలిపారు. ఈ మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్ నియమించగా.. ఫిబ్రవరి 3న నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలోని సిఫార్సులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించాం. ఈ నివేదికను పునఃపరిశీలించాలని వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి సవరణ నివేదిక ఇవ్వాలని కమిషన్‌ను ప్రభుత్వం కోరింది. న్యాయపరమైన చిక్కులు లేకుండా చట్టం తీసుకువచ్చేందుకు.. సవరణ నివేదికను కమిషన్ ఇచ్చింది. దాన్ని బిల్లు రూపంలో అసెంబ్లీ ముందుకు తీసుకురానున్నాం.

బీసీ కులగణన, రిజర్వేషన్ అంశాలపై మంత్రివర్గం చర్చించింది. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ముసాయిదా బిల్లు మంత్రివర్గం ముందుకు వచ్చింది. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలకు వేర్వేరు బిల్లులు తీసుకువచ్చి.. తీర్మానం చేయాలని నిర్ణయించాం. గతంలో బీసీ రిజర్వేషన్లను 37 శాతానికి పెంచుతూ కేంద్రానికి పంపించిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోనున్నాం. ఒక తీర్మానం పెండింగ్‌లో ఉన్నపుడు మరో తీర్మానం చేయడం కుదరనందువల్ల ఇందుకు నిర్ణయించాం. ప్రభుత్వం చెప్పినట్లు బలహీనవర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా చట్టాన్ని తీసుకువచ్చి.. అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.

రాష్ట్రాన్ని మూడు సెక్టార్లుగా విభజించాం. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్ని కోర్ ఏరియాగా.. ఔటర్ నుంచి ఆర్ఆర్ఆర్ బఫర్ వరకు తెలంగాణ అర్బన్‌గా.. ఆర్ఆర్ఆర్ బఫర్ అవతల ప్రాంతాన్ని నగరాలు, మున్సిపాలిటీలను మినహాయించి రూరల్‌గా విభజించాం. తెలంగాణ ఫ్యూచర్ సిటీపై సమావేశంలో చర్చించాం. ఏడు మండలాలు, 56 గ్రామాలతో ఎఫ్‌సీడీఏ ఏర్పాటు చేయనున్నాం. నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే వరకు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించాలని నిర్ణయించాం. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి వచ్చే 36 గ్రామాలు గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉండేవి. వాటిని అక్కడి నుంచి తొలగించి ఎఫ్‌సీడీఏకు బదిలీ చేశాం. ఫ్యూచర్ సిటీ కోసం 90 పోస్టులు మంజూరు చేశాం.

హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు బఫర్ 2 కి.మీ. వరకు పెంచడంతో 11 జిల్లాల్లోని 104 మండలాలు, 1,355 గ్రామాలతో హెచ్ఎండీఏ పరిధి పెరిగింది. ఈ విస్తీర్ణంలో 332 రెవెన్యూ గ్రామాలు రానున్నాయి.

కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేసేందుకు ఇందిరా 'మహిళాశక్తి మిషన్-2025' విధానం ఆమోదించాం. స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేదరిక నిర్మూలన కింద, పట్టణ ప్రాంతాల్లోని సంఘాలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద కొనసాగేవి. ఇకపై అన్ని మహిళా సంఘాలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ఇందిరా మహిళా సంఘాల సభ్యుల పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచాం. కొత్తగా సభ్యులుగా చేరేవారికి వయసు 18 నుంచి 15 ఏళ్లకు తగ్గించాం. ఇకనుంచి 15 నుంచి 65 ఏళ్ల వరకు సంఘాల్లో సభ్యులుగా కొనసాగవచ్చు.

తితిదే బోర్డు తరహాలో యాదగిరిగుట్ట ఆలయానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం.

గత పదేళ్లలో పర్యాటకం నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో ఇందుకు అనేక అనువైన ప్రాంతాలున్నా అభివృద్ధి చేయలేదు. ప్రభుత్వానికి ప్రత్యేక పాలసీ ఉండాలని తెలంగాణ పర్యాటక విధానం 2025-30ను ఆమోదించాం. దీని కింద రాష్ట్రంలోని 27 ప్రత్యేక కేంద్రాలను అభివృద్ధి చేస్తాం. ఐదేళ్లలో రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలు వచ్చేలా అనేక నిర్ణయాలు తీసుకుంటాం.

రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను నియమించాలని నిర్ణయం తీసుకున్నాం. గతంలోని వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలో యోగ్యులైన వారందరినీ తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

గంధమల్ల రిజర్వాయర్‌లో పునరావాస ప్యాకేజీ కింద గ్రామాల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.28 టీఎంసీల నుంచి 1.41 టీఎంసీలకు తగ్గించాలి మంత్రివర్గం నిర్ణయించింది.

శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ సమీపంలో ఈఎస్ఐ ఆసుపత్రి కోసం 5.15 ఎకరాలను కేటాయించాం.

2024 పారాలింపిక్స్ కాంస్య పతక విజేత దీప్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నాం.

కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, గురుకులాలకు 330 పోస్టులు మంజూరు చేశాం.

జీవన్‌దాన్ పాలసీలో ఇప్పటివరకూ అవయవదానం మాత్రమే ఉండగా.. కణజాల మార్పిడిని కొత్తగా చేర్చేందుకు మంత్రివర్గం ఆమోదించింది. ప్రభుత్వ స్థాయిల్లో అధికారిక, సలహా కమిటీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నాం" అని మంత్రులు చెప్పారు.

# మా చెల్లి అక్రమాలకు అమ్మ అండ

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ బెంచ్‌కు నివేదించారు. సరస్వతి పవర్ వాటాల వివాదంలో తల్లి ఆవేదనను అర్థం చేసుకోగలమని, ఆమెపై గౌరవమని, అయితే చెల్లి వెనకుండి చేయిస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికే ఈ పిటిషన్ వేశానని పేర్కొన్నారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్టర్‌లో వాటాదారుల పేర్లను సవరించి, తమ వాటాలు పునరుద్ధరించాలంటూ జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీలు పిటిషన్ వేసిన విషయం విదితమే. ఇందులో విజయమ్మ దాఖలు చేసిన కౌంటరుతోపాటు సరస్వతి పవర్, డైరెక్టర్ చాగరి జనార్దన్‌రెడ్డి వేసిన కౌంటర్లు, తనను పిటిషన్‌ను నుంచి తొలగించాలంటూ షర్మిల దాఖలు చేసిన పిటిషన్లపై జగన్ సమాధానమిస్తూ అఫిడవిట్ సమర్పించారు. 'షర్మిల అత్యాశ వల్లే అక్రమంగా వాటాల బదలాయింపు జరిగింది. మొత్తం వ్యవహారాన్ని షర్మిల ప్రణాళిక ప్రకారం తల్లిని ముందుంచి నడిపించింది. వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో తల్లి, ఇతరులను అడ్డుపెట్టుకుని వాటాలు బదలాయించడం వల్ల మాకు నష్టం వాటిల్లింది. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున చెల్లితో పరిస్థితులు చేయి దాటిపోకుండా నేనూ, భారతీ అమ్మ ద్వారా చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు' అని జగన్ పేర్కొన్నారు. 'షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదు. నిర్వహణలో భాగస్వామి కాలేదు. ఏ నష్టాలకూ హామీ ఇవ్వలేదు. కంపెనీలపై నమోదైన కేసులను ఎదుర్కోలేదు. అయినా తల్లిని బలిపశువును చేసి, మా వాటాలు లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది. కంపెనీ చట్టంలోని సెక్షన్-59 కింద రిజిస్టర్‌లో పేర్లను మార్చినపుడు.. సరైన కారణముంటే జోక్యం చేసుకునే పరిధి ట్రైబ్యునల్‌కు ఉంది. ప్రతివాదులు ఈ పిటిషన్‌కు తప్పుడు భాష్యం చెబుతూ దీనిపై ట్రైబ్యునల్ విచారించకుండా, కుటుంబ వివాదంగా మార్చుతున్నార'ని జగన్ ఆక్షేపించారు.

**పథకం ప్రకారమే తప్పించాలన్న అభ్యర్థన**

పథకం ప్రకారమే షర్మిల ఈ పిటిషన్ నుంచి తప్పించాలని కోరుతున్నారని జగన్ పేర్కొన్నారు. చెల్లి ఒత్తిడితో గిఫ్ట్‌డీడ్‌లను అడ్డుపెట్టుకుని వాటాల అక్రమ బదలాయింపును తల్లి సమర్థించుకుంటున్నారన్నారు. 'గిఫ్ట్‌డీడ్ ప్రక్రియ పూర్తికాలేదు. వాటాల సర్టిఫికెట్లను మేమింకా అమ్మకు అందజేయలేదు. వాటాలు బదలాయించలేదు. అసంపూర్తి గిఫ్ట్‌డీడ్‌తో వాటాల బదలాయింపు పూర్తైనట్లు కాదు. చట్టప్రకారం బదలాయింపు జరిగితేనే, చెల్లుబాటు అవుతుంద'ని వివరించారు. హైకోర్టు ఉత్తర్వుల అమలులో భాగంగా ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ వేసినట్లు తెలిపారు. ప్రస్తుత కేసులో బోర్డు డైరెక్టర్లు అక్రమంగా వాటాల బదలాయింపును ఆమోదించారని, అయితే, బోర్డు సమావేశం సమాచారం తనకు తెలియదంటూ ఒక డైరెక్టర్ పేర్కొన్నారని ట్రైబ్యునల్ దృష్టికి తెచ్చారు. సరస్వతి పవర్‌లోని వాటాలను కోర్టు కేసులన్నీ పూర్తయ్యేదాకా అమ్మ వద్ద ఉంచామని, షర్మిల వల్లే విజయమ్మ ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. 'చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవం. క్లాసిక్ రియాల్టీలోని వాటాల బదలాయింపుతో సరస్వతి పవర్‌లో 48.99% వాటా ఉందన్నది వాస్తవమే. గిఫ్ట్‌డీడ్ ఇచ్చినంత మాత్రాన వాటాలు బదలాయించినట్లు కాదు, ఆ వాటాలపై పూర్తి హక్కులు దాతవే. చెల్లిపై ఉన్న ప్రేమ, వాత్సల్యంతో నా ఆస్తులను భవిష్యత్తులో ఆమెకు ఇవ్వాలనుకున్నా. అందుకే ముందస్తు తేదీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. 'ఈ కేసులన్నీ తేలాకే' అంటూ ఎంవోయూలో స్పష్టంగా ఉంది. అయినా, అలాంటి ఒప్పందమేదీ లేదని అమ్మ చెప్పడం అవాస్తవం. షర్మిల మోసపూరిత చర్యల వల్ల ఆ ఒప్పందమూ ఆగిపోయింది. తుదకు దాన్ని రద్దు చేసుకున్నట్లు గతంలోనే చెప్పిన విషయాన్ని ట్రైబ్యునల్ పరిగణించాల'ని కోరారు.

# విజయవాడ, విశాఖపట్నం మెట్రోలకు 100% సాయం చేయాలి

- మొదటి పేజీ తరువాయి

అందువల్ల వీటికి సాధ్యమైనంత త్వరగా ఆమోదముద్ర వేసి, కేంద్ర మద్దతు అందించాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం తప్పనిసరిగా 100% నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. తొలిదశ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన అనుమతులు కూడా ఇప్పించాలని కోరారు.

**అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం విశాఖ**

హైదరాబాద్‌కు మెట్రోరైలు ప్రాజెక్టును రాష్ట్ర విభజనకు ముందే ఆమోదించినా, విజయవాడ, విశాఖపట్నం ప్రతిపాదనలను మాత్రం పెండింగ్‌లో ఉంచారని చంద్రబాబు గుర్తుచేశారు. 'ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పుడు విశాఖపట్నం చాలా ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రం. అక్కడ రోజురోజుకూ ట్రాఫిక్‌రద్దీ పెరుగుతోంది. 2026 జూన్‌కల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. అందువల్ల మెట్రోకారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం చాలా ముఖ్యం. తొలిదశలో నగరంలోని ప్రధాన కూడళ్లను కలుపుతూ ఎయిర్‌పోర్టు వరకు విస్తరించాలని ప్రణాళిక రూపొందించాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న రాజధాని అమరావతికి విజయవాడ గేట్‌వే కానుందని, అందువల్ల ఇక్కడి మెట్రోరైలు ప్రాజెక్టుకూ ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి, ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి విజయవాడ మెట్రో చాలా ముఖ్యం. పెరిగిపోతున్న నగర రవాణా అవసరాల దృష్ట్యా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని కోరారు. 'ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన విశాఖపట్నం, విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించడంపై కేంద్ర మంత్రితో ఫలవంతమైన చర్చలు జరిగాయి. మన వినతులకు సంపూర్ణంగా మద్దతు పలికిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

తరలించారు. ఘటనాస్థలంలో ముగ్గురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డ్రైవర్ చనిపోయారు.బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. ఆమె ఆస్పత్రికి వెళ్లి బాధితులకు అందుతున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి నాదెండ్ల**

రోడ్డు ప్రమాదంపై మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఎంపీ మహేశ్‌యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాదెండ్ల మనోహర్ చెప్పారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం..

# రేవంత్ విమర్శలను పట్టించుకోను

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనే విషయం ఈ ఎన్నికల ఫలితాలతో రుజువయిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటమిపై సమీక్షించుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. అక్కడ కూడా బలోపేతం అవుతామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి తనను టార్గెట్ చేశారని... ఆయన తనపై చేసిన వ్యక్తిగత విమర్శలపై తాను స్పందించనని అన్నారు. విధానపరమైన అంశాలపైనే తాను స్పందిస్తానని చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తమపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. గ్రాడ్యుయేట్లు, టీచర్లు తమపై నమ్మకం ఉంచి, గెలిపించడం సంతోషంగా ఉందని చెప్పారు.

## ఏప్రిల్ 20 నుంచి

# స్కూళ్లకు వేసవి సెలవులు

తెలంగాణలో ఎండలు మండ పోతుండడంతో రాష్ట్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుం ది. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15 నుంచే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఒంటిపూట నిర్వహించాలని సూచించింది. ఈమేరకు స్కూల్ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ కు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లు ఉదయం 8 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం 12:30 గంటలకు క్లోజ్ చేయాలని ఆదేశించింది. అదేవిధంగా, రాష్ట్రంలోని స్కూళ్లకు వచ్చే నెల (ఏప్రిల్) 20 నుంచి వేసవి సెలవులు ప్రకటిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లు మధ్యాహ్నం పూట క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. ఈమేరకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేసుకోవాలంటూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది.

# జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి

ఓవైపు ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరిగింది. క్రీవి రీహ్ లో జెలెన్ స్కీ జన్మించారు. క్రీవి రీహ్ లోని ఓ హోటల్ పై రష్యా క్షిపణితో దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారు. మరో 30 మంది గాయపడగా... వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది.

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ కు అమెరికా మద్దతుగా ఉంది. అయితే, ట్రంప్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన తర్వాత ఆ దేశం పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్ కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ సాయాన్ని నిలిపివేశారు. ఈ తరుణంలో జెలెన్స్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరగడం గమనార్హం.

# హకీంపేట, లగచర్లలో భూసేకరణకు బ్రేక్

వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, లగచర్లలో 110.32 ఎకరాల భూసేకరణకు గతేడాది నవంబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ల అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. పూర్తివివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, లగచర్ల డివిజన్ ఆర్డీవో, దుద్యాల తహసీల్దార్, టీఎస్ఐఐసీలకు నోటీసులు జారీచేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లరాదని స్పష్టం చేసింది. భూసేకరణ నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కుమ్మరి శివకుమార్, పి.గోపాల్‌నాయక్, మరో 14 మంది హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టి ఈ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.ఎస్.ప్రసాద్, వి.రఘునాథ్‌లు వాదనలు వినిపించారు. "భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ఎంత భూమి అవసరం? అనే వివరాలేవీ నోటిఫికేషన్‌లో లేవు. సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ తదితరాలను నిర్ధారించకుండానే ప్రక్రియ చేపట్టారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా చేపట్టిన ఈ ప్రక్రియను నిలిపివేయాలి" అని కోరారు.

# ఎగుమతిదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం

- మొదటి పేజీ తరువాయి

పీయూష్ గోయల్ అమెరికా ప్రతినిధులతో చర్చించేందుకు ఇప్పటికే అక్కడికి చేరుకున్నారన్నారు. వారితో జరిపే చర్చలు ఫలప్రదంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్‌పై గురువారం విశాఖలో మంత్రి పలు రంగాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల కోసం 'కొత్త క్రెడిట్ ఎసెస్‌మెంట్ మోడల్'ను ప్రారంభించారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇతర అధికారులతో కలిసి నిర్మలా సీతారామన్... విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది**

ఏపీలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొనసాగుతున్న ప్రాజెక్టులన్నింటికీ నిధులు అందిస్తున్నామని, లోటూ రాకుండా పూర్తి సహకారం అందిస్తున్నట్లు నిర్మల చెప్పారు. 'ఏపీలో పోలవరం పూర్తి ఖర్చును కేంద్రమే భరిస్తుంది. అమరావతి నిర్మాణానికి రుణ సాయం దక్కేలా చేస్తున్నాం. విశాఖ స్టీలుప్లాంటుకు ఎక్కువ నిధులు కేటాయించి ఆదుకున్నాం' అని చెప్పారు. గోదావరి చెంతనే ఉన్నా కొన్ని గ్రామాల్లో కాలుష్యం వల్ల తాగునీరు అందని పరిస్థితి ఉండేదని, జలజీవన్ మిషన్ ద్వారా పలుచోట్ల ఆ సమస్య తీరిందన్నారు. వచ్చే ఏడాదికి 95% మంది ఆదాయపన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారతారన్నారు.

# కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 06,**శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందు కు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తుల కు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం, పట్టాభిషేకం విధుల నిర్వహణ కు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని, ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయం లో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బంది ని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియం లో పర్మినెంట్ గా మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రిస్కుటీముల ను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయిత గాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూల లకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాల ని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్లో దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కళ్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారుల కు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్ర స్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు.

అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు సూదన్,దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

● ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 1వ,3వ,5వ ర్యాంకులు సాధించిన విద్యార్థులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 06,** భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత మెరుగైన ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన 1వ,3వ,5వ సెమిస్టర్ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో మొదటి సెమిస్టర్ విద్యార్థిని పుట్టి స్వాతి 8.94 బి.యస్.సి. (యమ్ పి.సియస్). ద్వితీయ స్థానంలో మూడవ సెమిస్టర్ విద్యార్థిని యస్. వినీషా 8.72 (బి.కామ్), తృతీయ స్థానంలో మొదటి సెమిస్టర్ విద్యార్థి సిహెచ్. సాయిక్రిష్ణ 8.64 బి.యస్.సి. (యమ్. సి.సియస్) మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులు పి.కావ్య 8.58, వై .గగన 8.54, వి.పూజిత 8.18, ఓ.సోనీ సరయు 8.40, జె.స్నేహాలత 8.32, జి.ప్రియాంక 8.43, కొమరం నాగలక్ష్మి(బి.ఏ) 8.10.ఉత్తమ ఫలితాలు సాధించిన మూడవ సెమిస్టర్ విద్యార్థులు ఎస్కె హుస్సేన్ బీ 8.45, ఎస్కె. నజీమా బేగం 8.19, బి ఆశదీపిక 8.40 , యస్.పవన్ జగన్నాథ్ 7.78, డి.వేద వర్షిత 8.14, ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి సెమిస్టర్ విద్యార్థులు బి.శ్రీలేఖ 8.22, కె.రవళిక 8.13, జి.మౌనిక 8.41, ఎస్కె.నస్రా (బి.ఎ) 7.98. తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టరులు కందుల రవికుమార్, సిద్దార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ బి.రఘు. మరియు అధ్యాపక,అద్యపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు...

## జీఎం ను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య

● జిఎం కు మహిళా దినోత్సవ ఆహ్వానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06,**చుంచుపల్లి మండలం సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయ తీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిఎం కార్యాలయంలో జి యం శాలెం రాజ్ కు ఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన జిఎం తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత ఉమాదేవి లావణ్య పాల్గొన్నారు.

## దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా భవాని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06,**
తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు.ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా,రంగారెడ్డి జిల్లా కూకట్పల్లిల లో పనిచేశారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలను బహుకరించారు.

## కొత్తగూడెం వాసి కంచి జవహర్ జో కి డాక్టరేట్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**
కొత్తగూడెం కి చెందిన సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జవహర్ జో ఏసిఈ థియోలజికల్ ఓపెన్ యునివర్సిటీ హైదరాబాద్ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. వైస్ చాన్సలర్ విజయ్ మోహన్ రావు ఆధ్వర్యాన జరిగిన విశ్వాసం, అనుభవం, పరిశోదనాత్మక గ్రంధానికి డాక్టరేట్ ప్రకటించారు. కాగా కంచి జవహర్ జో ని, హెన్నా ని స్కూల్ ఉపాధ్యాయులు మరియు ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యాయులు పలువురు సాయి ఎక్సలెంట్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ వశిష్టస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విశ్వశాంతి ప్రిన్సిపాల్ నర్సింహారావు అభినందించారు.

# మద్యం సిండికేట్ కు అనుమతి ఇచ్చారా? అమ్ముడు పోయారా?

● మద్యం దందా పై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయాలి
● జిల్లాలో చేతులు మారుతున్న వందల కోట్లు
● సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మార్చి 06,**
టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం సేవా ఘడ్ యందు ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు నియోజకవర్గం లో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు ఇలా జిల్లాలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు1/70 యాక్టు, పీసా చట్టాలు ఆములలో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో కుటుంబాలలో ఘర్షణలకు పాల్పడుతున్నారు. సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరపున ఇల్లందు ఎక్సైజ్ శాఖ సిఐ కి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగింది మరియు ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇది దేనికి నిదర్శనం అనేది ఎక్సైజ్ శాఖ తెలపాలని అన్నారు మద్యం సిండికేట్ దందాపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి భదవత్ సురేష్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్ మండల కార్యదర్శి లక్పతి నాయక్ ఉపాధ్యక్షులు లక్ష్మీపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## ఇన్స్పైర్ అవార్డుకి ఎంపికైన సింగరేణి పాఠశాల విద్యార్థి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించే సైన్స్ ఇన్స్పైర్ మానక్ అవార్డు 2024- 25వ సంవత్సరంలో సింగరేణి ఉన్నత పాఠశాల పీవీ కాలనీ మణుగూరు విద్యార్థి . ఇంతియాజ్ ఇంక్ ఫ్రమ్ స్మోక్ అనే అంశానికి గాను సెలెక్ట్ చేయబడి రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఇవ్వబడే 10 వేల రూపాయలు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్స్, వర్కింగ్ మోడల్స్ తయారు చేసి రాబోయే సంవత్సరంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రమేష్, ప్రధానోపాధ్యాయురాలు, స్వరూప రాణి సెలెక్ట్ కాబడిన విద్యార్థి .ఇంతియాజ్ ను, మరియు గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు మమత ని అభినందించారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, ప్రమాదకర డ్రైవింగ్ పై అవగాహన సదస్సు...

- గంజాయి, డ్రగ్స్' మహమ్మారిని తరిమికొడదాంబియువతను కాపాడుదాం.
- సేవ్ యూత్... సేవ్ వనపర్తి...
- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రావుల.గిరిధర్...

**పెబ్బేర్ మున్సిపాలిటీ మార్చ్/06 (సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం నందు అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో
సైబర్ నేరాలు, ప్రమాదకర డ్రైవింగ్, డ్రగ్స్, వంటి వాటికి అలవాటు పడకుండా ఐ హెచ్ అర్ సి జిల్లా అధ్యక్షులు తరుణ్ వారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిధిగా పాల్గొన్న వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రావ్ .పాల్గొని
సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రమ్ హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు.
నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని విద్యార్థులకు వివరించడం జరిగింది.
అదేవిధంగా ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్, మద్యం అల్లవాటు చేసుకోరాదని చెప్పారు. కుండా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని చెప్పారు. చిన్న చిన్న పిల్లలు గంజాయికి అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని, అది మనుషుల జీవితాలనే నాశనం చేస్తుందని, చట్టరీత్యా నేరమని చెప్పారు. అలా ఎవరైనా గంజాయి తాగుతున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. 18 దాటిన వారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వెహికిల్స్ నడపాలని, ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చట్టరీత్యా అది నేరమని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలే రోడ్డున పడే అవకాశం ఉంటుంది కనుక వెహికిల్స్ నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పరు.
ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ఎంఈవో జయరాములు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బలవర్దన్ ,వడ్డే రమేష్ ,సొప్పరి ప్రకాష్ ,కర్ణకర్ గౌడ్, కళ్యాణ్ గౌడ్, నవీన్ ,అంజి,బలగౌడ్ కౌన్సిల్ సభ్యులు,250 స్టూడెంట్స్ పాల్గొన్నారు.




# భద్రాచలంలో కరెంటు సమస్యల కు చెక్ పెట్టనున్న అధికారులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,** భద్రాచలంలోని కొన్ని కాలనీలలో వేసవి కాలం వస్తే కరెంటు సమస్యలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు వేసవి సమయంలో ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా వివిధ కాలనీలలో 28 కొత్త ట్రాన్స్ఫార్మర్లను సిద్ధం చేశారు. ఒక కోటి 50 లక్షల నిధులతో 28 ట్రాన్స్ఫార్మర్లను వివిధ కాలనీలలో ఏర్పాటు చేశారు.. గురువారం 12 ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ ఉన్నత అధికారులు ఎస్ ఈ దామోదర్, డి ఈ జీవన్ కుమార్, ఏ ఈ రాజారావుతో పాటు విద్యుత్ లైన్ మెన్ లు, సిబ్బంది స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06,**
భద్రాచలం బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని గదులు, మరుగుదొడ్లు మరియు బట్టలు ఎండబెట్టుకునే స్థలాన్ని, వంటగదిని, పరిశీలించారు. రోజువారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు.వసతి గృహంలో గదుల డోర్లు, కిటికీలు, మరుగుదొడ్ల డోర్లు, మెయిన్ గేటు సరిగా లేకపోవటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని రిపేరు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేయడానికి వీలుగా వసతి గృహంలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని బీసీ సంక్షేమ అధికారి ఇందిరాను ఆదేశించారు. వస్తి గృహంలో పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం మరియు స్నాక్స్ అందిస్తున్నారా అని తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏరోజుకా రోజు బియ్యాన్ని శుభ్రం చేసి వంట చేయాలని సూచించారు. వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బీసీ సంక్షేమాధికారి ఇందిరా మరియు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకేరు వాగు శాపం బిఆర్ఎస్, బిజెపి పార్టీదే....

- సొమ్మొకరిది సోకొకరిదిలా మాజీ మంత్రి పోకడలు..
- నిండుకుండలా ఎస్సారెస్పీ ఫీడర్ ఛానల్...
- ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన ఎమ్మెల్యే నాగరాజు ..
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- గతంలో ఏదైతే రైతులకు మాట ఇచ్చినట్లే %హ=బ్రా% నీటిని తెప్పించిన ఘనత వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు...



**సి కె న్యూస్ ప్రతినిధి:**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్లు గ్రామ ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మండలంలోనీ కెనాల్ కాలువలను సందర్శించారు. ఈ సందర్శనలో ఉప్పరపల్లి గ్రామం నుండి కెనాల్ ద్వారా ఎల్ పాయింట్ నుండి రోలకల్లు రావూరు గ్రామాల మీదుగా ప్రవహించే ఆకేరు వాగులోకి సాగునీరు నిరంతరంగా అందేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు...
రైతులకు నీటి కొరత సమస్య తలెత్తకుండా ఉండేందుకు, ఎస్సారెస్పీ లేబర్తి ,బొక్కల గూడెం గ్రామాలలో కాలువలకు స్వంత ఖర్చుతో మిషన్ తెప్పించి కాలువలను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారు. దీంతో, ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీరు అందుతుంది...
వర్ధన్నపేట కోనారెడ్డి చెరువుకు ఫీడర్ ఛానల్ ద్వారా వెళ్లే మార్గంలోన కాలువను శుభ్రం చేయించారు ,యస్ ఆర్ యస్ పి కెనాల్ కాలువలో కొన్ని ప్రాంతాల్లో మట్టి కట్టలు ఏర్పడటం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గం వైపు నీటి ప్రవాహం సరిగ్గా జరగడం లేదని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, స్వంత ఖర్చుతో హిటాచి మెషిన్ ఏర్పాటు చేసి, ఆ మట్టికట్టలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కృషితో, నీటి ప్రవాహం పునరుద్ధరించబడింది మరియు రైతులకు సాగునీరు నిరాటంకంగా అందే పరిస్థితి ఏర్పడింది..ఎమ్మెల్యే నాగరాజు కృషి వల్ల కాలువల ద్వారా నీరు నిరంతరాయంగా అందుతుందన్న ఆనందంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, తక్షణ చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యే కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామన్న సంకల్పాన్ని ఎమ్మెల్యే నాగరాజు వ్యక్తం చేశారు.....

# నీరు పేద కుటుంబానికి వివాహానికీ ఆర్థిక సాయం, అందచేసిన యువనాయకుడు శ్రీకాంత్




**మార్చ్ 07 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రానికి చెందిన పుళ్ళబోయిన ఏళ్లం అనిత ల కూతురు ప్రవలిక వివాహానికిలిదుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 1 క్వింటాల్ బియం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. సంద్రుగు రాజు, తిరుపతిప్రశాంత్ ,సాయికుమార్ ,శ్రీమాన్, ప్రవీణ్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య

- సిహెచ్ సుభాషిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కు మహిళా దినోత్సవ ఆహ్వానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పరిషత్ కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పాల్గొనాలని చుంచుపల్లి మండల పరిషత్ అధికారిని సుభాషి కి ఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత ఉమాదేవి లావణ్య పాల్గొన్నారు.

# దళిత బిడ్డ అని చూడకుండా రక్షక భటులతో కొట్టించి రాక్షస ఆనందం పొందుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య


**సీకే న్యూస్ మార్చి 6 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ బి ఆర్ఎస్ పార్టీ కార్యలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య.తను మాట్లాడుతూ కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరి చెప్పుకుంటూ బి ఆర్ ఎస్ పార్టీ గెలిపించిన ఎమ్మెల్యేగా చలామణి అవుతూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ ,నైతిక విలువలకు భంగం కలిగిస్తూ ,అభివృద్ధి చేయకుండా గొప్పలు చెప్పుకుంటున్నావ్, స్టేషన్ ఘన్పూర్ కి ఎమ్మెల్యేగా 30 సంవత్సరాలు ఉండి కూడా రాజమేలుతూ ఎటువంటి అభివృద్ధి చేయలేదు, నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పనులు అభివృద్ధి పనులు చేయించిన వాటి బిల్లులు కూడా ఈ కాంగ్రెస్ పార్టీ పని చేసినటువంటి వారికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిల్లులు ఇవ్వడంలేదని, పనిచేసిన కాంట్రాక్టర్లు లబోదిబో మొత్తుకుంటున్నారు. ఇటువంటి కాలంలో సుప్రీంకోర్టు పార్టీలు మారిన వారి తీరును చూసి మంచి నిర్ణయం తెలియపరచి నారు. అప్పటినుండి శ్రీహరికి చమటలు పడుతున్నాయి, ఎలక్షన్స్ వస్తాయని నేను ఓడిపోతానని భయం శ్రీహరికి తట్టింది 800 వందల కోట్ల రూపాయలు తీసుకొస్తానని గ్లోబల్ ప్రచారం చేస్తున్నాడు, వాటికి ప్రపోజల్సు, ఎస్టిమేషన్లు తప్ప ప్రత్యేక జీవోలు లేవు నేను ఆగస్టు మూడో తారీకు రోజు 2023 సంవత్సరం కాలంలో స్టేషన్ఘన్పూర్ కు 100 పడకల ఆసుపత్రి నియోజకవర్గంలో దానికి అయ్యే 37 కోట్లు 50 లక్షల రూపాయలను మంజూర చేయించినాను, జీవోను ఆరోజులలో తీసుకొచ్చిన పార్టీ బి ఆర్ఎస్ ఆర్ టి నంబర్ 432 ఆ ప్రయత్నం చేసింది నేనేనని 14 కోట్ల తో ఎగువ ప్రాంతం వేలేరు, నారాయణగిరి, ముప్పారం, చింతూరు మొదలైన ప్రాంతాలకు కేటీఆర్ తో శంకుస్థాపన చేయించాను ఇప్పుడు మాత్రం ఆ పనులు కుంటి సాకుగా జరుగుతున్నయని, ఇంటిగ్రేటెడ్ రిసెప్షన్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీస్ ఏర్పాటు చేస్తున్నానని ఆట పట్టిస్తున్నారు. ఇదంతా ఉత్తదే, మీ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గారంటీలతో పాటు 420 హామీలు ఎక్కడ లేవు, కేసీఆర్ అన్నట్లు శ్రీహరిని రాజకీయ సమాధి చేస్తాం ,ఆ సమాధిని అతనే తోడుకున్నాడు. బి ఆర్ఎస్ కార్యకర్తల చెమటతో గెలిచి, తిన్నింటి వాసాలు లెక్క పెడుతూ, బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం బి ఆర్ఎస్ పార్టీని మోసం చేసినాడు. నీవు ఆలోచన పరుడివైతే, నిజాయితీగల వ్యక్తి వైతే, బి ఆర్ఎస్ పార్టీ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నావు, నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలవాలన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీలో కడియం శ్రీహరి 1994 – 2004 వరకు ఒక రాక్షస పాలన, నిరంకుశ పాలన చేసినావు, ప్రజలందరూ నిన్ను కల్నాయక్, దళిత దొర, ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ అని ప్రజలందరికీ తెలుసు, ప్రజలను నీవు అరెస్టు చేయించడం, నిర్బంధం పెట్టి పోలీస్ స్టేషన్లో ఉంచడం, స్టేషన్ ఘన్పూర్ ప్రజలు మరువలేదని, పది సంవత్సరంలో బి ఆర్ఎస్ పార్టీలో పదవులను అనుభవించి, ఎంపీగా రెండు పర్యాయాలు ,ఎమ్మెల్సీ గా ,ఉప ముఖ్యమంత్రిగా ,విద్య మంత్రిగా ఉన్నావు ,ప్రజలకు ఏం మేలు చేయలేదు, జానకిపురం కురుసపల్లి రమేష్ మల్లికార్జున స్వామి గుడి వద్ద పోలీసు వారు దొంగలున్నారు జాగ్రత్త అని వ్రాసి బోర్డు పెట్టినారు. ఆ బ్యానర్ కింద కాంగ్రెస్ పార్టీ వారు ఎమ్మెల్యే ఫోటో దిగినారు. అటువంటి ఫోటో వాట్సాప్ లో చూసి రమేష్ గ్రామంలో రాజకీయ దొంగలు ఉన్నారు జాగ్రత్త అని ట్యాగ్ లైన్ పెట్టినందుకు ధర్మసాగర్ పోలీసు సిబ్బంది మడికొండ లో బ్రాండ్ షాపులో పనిచేస్తున్న కురసపల్లి రమేష్ వద్దకు వెళ్లి సిఐ రమ్మంటున్నారని కానిస్టేబుల్ వెళ్లి ద్విచక్ర వాహనం మీద కూర్చుండబెట్టుకొని స్టేషన్కు తీసుకొని వచ్చి, తనను పోలీసు వారు దుర్భాషలు మాట్లాడుతూ చితకబాదారు. ఆ సంఘటనను బి ర్ఎస్ పార్టీ ఖండిస్తుంది .ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీవు పోలీసులతో కొట్టించి, శునకా ఆనందం పొందుతున్నావు. నిజానికి దిగజారుడుతనానికి నీవే నిదర్శనం గుర్తుంచుకో, పోలీసు సిబ్బంది రమేష్ అలా ట్యాగ్లైన్ పెడితే కేసులు పెట్టాలి, జైలుకు పంపాలి, కొట్టడం ఏమిటి, ఒక దళిత బిడ్డ అని చూడకుండా ఇంత పాపానికి ఒడి కడుతున్నావ్, నీకు రోజులు దగ్గరపడ్డాయి ,పోలీసు పై అధికారులు ధర్మసాగర్ ఎస్ఐ సిఐ ని సస్పెండ్ చేయాలని, లేకుంటే ధర్మసాగర్ మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు మొదలు పెడుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటేశ్వర్లు ,మాజీ ఎంపీటీసీ బొడ్డు శోభ సోమయ్య, జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్, మహమ్మద్ లాల్ , వైస్ ఎంపీపీ బండారి రవీందర్,కొరసపల్లి రమేష్, గ్రామాల నుండి వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సుజాతనగర్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.

**ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి.**

**ఇంటర్మీడియట్ విద్య ఇక మండల కేంద్రంలోనే.**

**హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,** సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది. పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాశారు. దేంతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహనీయుల అడుగుజాడలే మహిళాభివృద్ధికి సోపానాలు






- తుడా కార్యదర్శి డాక్టర్ జి వెంకటనారాయణ.
- సమాజ సేవ ప్రజా కళావేదిక లక్ష్యం.
- వ్యవస్థాపక అధ్యక్షులు.

**తిరుపతి మార్చి 6 సి కే న్యూస్ :** భారతదేశంలో దాదాపు 140 కోట్ల జనాభాలో 70 కోట్ల కు పైగా మహిళలే ఉన్నారని, అలాంటప్పుడు పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు కల్పించగలిగితే చిత్రపటంలో భారతీయ మహిళలకు దక్కిన గౌరవం దిశ దశల కీర్తిని ప్రార్థిస్తుందని తుడా కార్యదర్శి డాక్టర్ జి వెంకటనారాయణ అన్నారు. అలాగే గాంధీజీ కందుకూరి, రాజా రామ్మోహన్ రాయ్, పూలే వంటి మహనీయులు మహిళల కోసం ప్రవేశపెట్టిన సంస్కరణల అడుగుజాడలే నేటి మహిళాభివృద్ధికి సోపానాలని ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రజా కళావేదిక నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నేడు పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారికి గౌరవ పురస్కారాలు అందజేయడం సంస్థ నిర్వాహకులను అభినందించారు మహిళలు ఆకాశంలో సగం ఉన్న అవకాశాలు తక్కువగా ఉన్నాయని మహిళలను అభివృద్ధి చేసినప్పుడే ఇల్లు సమాజం దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని ఆయన సూచించారు. అటుతరువాత మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి సేవలందిస్తున్న మానవ మహనీయులను గుర్తించి వారిని గౌరవించి సత్కరించడమే ప్రజా కళావేదిక లక్ష్యమని సంస్థ అధినేత, సీనియర్ పాత్రికేయుడు రచయిత అరవ జయపాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ముందుగానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మహిళ కార్మికులకు సత్కరించుకోవడం ఎంతో అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు తనకు ఇచ్చిన సంస్కారం మానవసేవే మాధవసేవ అని దీంతో ఉడతా భక్తిగా తన వంతు సహకారం సేవలందిస్తున్నానని తెలియజేశారు. సమాజంలో గొప్ప గొప్ప పదవులలో ఉన్న మహిళలకే కాక అట్టడుగున బాధ్యతగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సత్కరించుకోవడం ప్రజా కళావేదిక గొప్పతనం అన్నారు. అనంతరం రుయా ఆసుపత్రి మహిళ వైద్యురాలు డాక్టర్ రోజారమణి మాట్లాడుతూ మహిళలు పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, తమ ఇంటిని, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే ఆరోగ్యకరమైన మంచి వాతావరణం కలుగుతుందన్నారు. దీంతో మంచి ఆలోచనలు కూడా మనకు వస్తాయని సమాజం కూడా అభివృద్ధి పదంలో నడుస్తుందని ఆమె మహిళలకు సూచించారు ఈ కార్యక్రమంలో రుక్మిణీ రెడ్డి , కిష్ణ కుమారి ఇరువురూ కలిసి మహిళలను ఉత్తేజం కోసం చక్కటి జానపదం పాటను వినిపించారు. ఈ పాటను అందరూ ఆసక్తిగా వింటూ అభినందనలు తెలిపారు. తదనంతరం 30 మంది మహిళా కార్మీకులకు ఘనంగా సత్కరించడం జరిగింది.

# నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘ-ఎస్పీ



**ఒంగోలు మార్చి 6 సి కే న్యూస్ :**నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసినట్టు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు.ప్రకాశం జిల్లా పరిధిలో లా , ఆర్డర్ కాపాడుట, నేరాలు , ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కామేపల్లి గ్రామానికి చెందిన ఏల్లూరు రాంబాబు అనే వ్యక్తి గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ కి అత్యాధునిక సాంకేతికత కూడిన డ్రోన్ కెమెరాను అందచేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ ను జరుగుమల్లి పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు.జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ మీడియా సమావేశం.




**సి కే న్యూస్ :** వితండవాదం చేస్తున్న శ్రీ జగన్మోహన్ రెడ్డి. అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొట్టి , ఎగనామం పెట్టి నిన్న తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ప్రెస్ మీట్ పెట్టి రెండు గంటలపాటు ఎన్డీఏ ప్రభుత్వం పై దుష్ప్రచార దాడి చేసారు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు.

ఆయన ప్రసంగం అంతా అర్ధసత్యాలు ,అసత్యాలు వితండవాదాలతో నిండుకుంది

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని , సూపర్ సిక్స్ పథకాలు ఎగ్గొట్టిందని పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు .

9 నెలల ఎన్డీఏ ప్రభుత్వం తాము ఇచ్చిన హామీలులో 57 పూర్తిగా అమలు అమలు చేయడం జరిగింది . మరో 52 హామీలు పాక్షికంగా అమలు చేశారు . ఇతరత్రా మంచి పనులు 500 పైగా చేయడం జరిగింది .

శ్రీ జగన్ ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేయడమైనది ,ఇందుకు సంబంధించి ఏడాదికి అసలు , వడ్డీలు రూ. 66 వేల కోట్లు చెల్లించాలి . అలాగే రూ . 1.4 లక్షల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది .

9 నెలల కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి , హామీలు అమలు చేసిన తీరు గమనించి ఇటీవల జరిగిన పట్టభద్రులు ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులకు 65% ఓట్లతో ఘన విజయం చేకూర్చారు ప్రజలు .

ప్రతిపక్ష నాయకుడి హోదాకు సంబంధించి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి అన్ని తెలిసి వితండవాదం చేస్తున్నారు .

శాసనసభలో 10% సీట్లు గెలిచిన పార్టీ నాయకుడికి ప్రతిపక్ష నాయకుడి హోదా లభిస్తుంది.

ఆ విషయం జగన్మోహన్ రెడ్డి గారికి తెలిసే గతంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి శాసనసభలో మాట్లాడుతూ ఇంకో ఐదు మంది మీ ఎమ్మెల్యేలు ను లాగేస్తే మీ ప్రతిపక్ష నాయకుడి హోదా పోతుంది అని బహిరంగంగా మాట్లాడారు .

ఆ జగన్మోహన్ రెడ్డి గారే ఇప్పుడు 11 సీట్లతో నాకు ప్రతిపక్ష నాయకుడు హోదా ఇవ్వలేదని చెప్పి వితండవాదంతో ప్రజల ను మభ్యపెడుతున్నారు

శాసనసభలో ప్రతిపక్ష పార్టీ నేతకు ఇచ్చే సమయానికి ప్రతిపక్ష నాయకుడు హోదాకు అసలు సంబంధం ఉండదు .

శాసనసభలో ప్రతిపక్ష పార్టీ కి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం బట్టి సమయాన్ని ఆ పార్టీ నేతకు కేటాయిస్తారు .

ప్రతిపక్ష నాయకుడి హోదా ఉంటే అదనంగా క్యాబినెట్ ర్యాంకు మంత్రి హోదా అధికారికంగా లభిస్తుంది .

అంతేతప్ప శాసనసభలో మాట్లాడే సమయం కేటాయింపుకు సంబంధం ఉండదు .

శాసనసభలో ప్రతిపక్ష పార్టీ నేతగా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి నిబంధన ప్రకారం ఇవ్వవలసిన సమయం తప్పకుండా ఇచ్చే అవకాశం ఉంది .

ప్రతిపక్ష పార్టీ నేతగా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి శాసనసభలో ప్రతిపక్ష బెంచ్ ల వరుసలో లో మొదటి బెంచ్ లో స్థానం సీటు కేటాయించడం జరిగింది

అయినా కూడా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు , వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరు కావడం లేదు . దీనికి కారణం శాసనసభలో తాముంటే గతంలో తమ పాలనలో చేసిన అరాచకాలకు , దోపిడీకి ,అక్రమాలకు ,ఆశ్రిత పక్షపాతం కు కక్ష సాధింపు చర్యలకు తగు సమాధానాలు చెప్పవలసి ఉంటుంది . ఆ చెప్పగలిగిన ధైర్యం లేదు కాబట్టే అసెంబ్లీ అసెంబ్లీ సమావేశాల నుండి తప్పించుకోవడానికి ప్రతిపక్ష నాయకుడు హోదా డ్రామా ఆడుతున్నారు , శాసన సభ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారు .

ఎన్నికల హామీలు గురించి , సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడే అర్హత , కనీస నైతిక హక్కు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి కి గాని , వైకాపా నాయకులకు గాని ఎక్కడ ఉంది?

గతంలో శ్రీ జగన్ ఇచ్చిన నవరత్న హామీలు , మేనిఫెస్టో హామీలల్లో 85% అమలు చేయలేదు.

అందుకే రాష్ట్ర ప్రజలు వారికి 151 నుండి 11 స్థానాలకు పరిమితం చేశారు .

ఐదేళ్లలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు శ్రీ జగన్మోహన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారు .

వైకాపా పాలనలో పట్టభద్రుల నిరుద్యోగం 24 శాతం పెరిగి దేశంలో మొదటి స్థానంలో నిలిచింది.

. గతంలో టిడిపి ప్రభుత్వం ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇవ్వగా దాని ని రద్దు చేసిన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి నిరుద్యోగుల గురించి మాట్లాడే అర్హత లేదు .

ఏటా డీఎస్సీ జరుపుతా మని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పారు శ్రీ జగన్ .

ఆయన పాలనలో ఒకే ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు .

1994 నుండి నేటి వరకు టిడిపి ప్రభుత్వాలు 1.80 లక్షల ఉపాధ్యాయ నియామకాలు చేసింది .

తల్లికి వందనం అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు గురించి మాట్లాడే అర్హత శ్రీ జగన్ కి లేదు

తల్లికి వందనం వైస్ అమ్మఒడి .....

ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ 15వేలు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పి రూ. 13వేలు మాత్రమే ఇచ్చారు . 85 లక్షల మంది విద్యార్థులు ఉంటే కేవలం 42 లక్షల మందికి ఇచ్చి మరో 43 లక్షల మందికి ఎగనాం పెట్టిన శ్రీ జగన్ కు తల్లికి వందనం ,సూపర్ సిక్స్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు .

ఇప్పుడు కూటమి ప్రభుత్వం అర్హులందరికీ రూ . 15వేలు వంతున తల్లికి వందనం అమలు చేయడానికి నిధులు కేటాయించడం జరిగింది

అన్నదాత సుఖీభవ వవైస్ రైతు భరోసా ...

శ్రీ జగన్ తన పాలనలో రాష్ట్ర రైతు భరోసా కు రాష్ట్ర నిధుల నుండి ఒక్కొక్క రైతుకు రూ .7500 మాత్రమే ఇచ్చారు .

ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఒక్కో రైతుకు రాష్ట్ర నిధుల నుండి రూ. 14వేలు ఇవ్వనున్నది .

దీపం 2 -0 పథకం కింద నమోదు చేసుకున్న 93 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగింది .

జగన్ పాలనలో గ్యాస్ ధరలు భారీగా పెంచారు .

శ్రీ జగన్ తన పాలనలో పేదలకు కడుపు నిండా అన్నా క్యాంటీన్ లను రద్దు చేస్తే కూటమి ప్రభుత్వం 204 అన్న క్యాంటీన్లలో పేదలకు రూ.5 కే ఆకలి తీరుస్తున్నది.

శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు తన పాలనలో రైతు రుణమాఫీ , నిరుద్యోగ భృతి , విదేశీ విద్య , చంద్రన్న బీమా , చంద్రన్న పండుగ కానుకలు లాంటి 120 వరకు పేదల సంక్షేమ పథకాలను రద్దు చేశారు . అలాంటి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పుడు సంక్షేమ పథకాల గురించి మొసలి కన్నీరు కారుస్తూ తప్పుడు ప్రచారాలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు .

ముఖ్యమంత్రి గారు ఇటీవల గంగాధరనెల్లూరు సభలో మాట్లాడిన మాటలను వక్రీకరించి వైకాపా వారికి సంక్షేమ పథకాలు ఇవ్వకూడదు , వారికి పనిచేయకూడదు అని చెప్పినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు .

ఇలా చేయడం సిగ్గు చేటు .

కూటమి ప్రభుత్వం పార్టీ రాజకీయాలకు , పార్టీలకు, కులాలకు , మతాలకు , రాజకీయాలకు , రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నది. చేస్తుంది .

అర్హులైన వైకాపా వారికి ఎక్కడైనా సంక్షేమ పథకాలను రద్దు చేసి ఉంటే ఆయా జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ చంద్రబాబు నాయుడు గారు గంగాధర్ నెల్లూరు సభలో కొంతమంది వైకాపా నాయకులు అక్రమ సంపాదన కోసం కొంతమంది టిడిపి నా నాయకుల దగ్గర చేరి అక్రమం గా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారు .

అటువంటివారిని దగ్గరకు తీస్తే వారి పనులు చేస్తే వారు తిరిగి తమకు ద్రోహం చేస్తారు కాబట్టి అటువంటి వారి పనులను చేయవద్దని నాయకులకు చెప్పారు తప్ప సంక్షేమ పథకాలను అమలు చేయవద్దని ఎవరికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు .

ఆయన మాటల ను వక్రీకరిస్తూ వైకాపా నాయకులు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు.

శ్రీ జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీ లేదంటే రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడి హోదా యున్న కుర్చీ పై ఆరాటం , వ్యామోహం తప్ప ప్రజలపట్ల , ప్రజా సమస్యల పట్ల ద్యాస , తపన , శ్రద్ధ లేదు .

అసెంబ్లీ హాజరుకాకుండా , ఎగనామం పెట్టి బయట మాటలాడే వారు ఎమ్మెల్యేలు గా కొనసాగే అర్హత లేదు .

అసెంబ్లీ కి వెళ్లని ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేల పదవులకు రాజీనాలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను .

# ఈ అక్కాచెల్లెళ్ళు ఆదర్శ దొంగలు...

- తమిళనాడు వాసులు అరెస్టు...
- బంగారు నగలు స్వాధీనం...



**శ్రీకాళహస్తి, మార్చి 6 సి కే న్యూస్ :** అక్క చెల్లెళ్లను, అన్నదమ్ములను ఆదర్శంగా తీసుకోవాలని పెద్దలు చెబుతుంటారు. వారి అడుగు జాడల్లో నడిస్తే మంచి జరుగుతుందని చెబుతుంటారు. అయితే తమిళనాడులోని మదురై ప్రాంతానికి చెందిన ఇద్దరు సోదరీమణులు కలిసి దొంగతనాలు చేయడం వీరి ప్రత్యేకత. శ్రీకాళహస్తిలో దొంగతనాలు చేసి గురువారం పోలీసులకు పట్టు బడ్డారు. పోలీసులు వీరి బండారాన్ని బయటపెట్టారు. స్థానిక డిఎస్పి నరసింహమూర్తి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని మదురై ప్రాంతానికి చెందిన మీనాక్షి, పొన్నుమణి అక్కచెల్లెళ్లు. తమిళనాడులోని పలు ప్రాంతాల్లో వీరు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరిపై పలు కేసులు కూడా ఉన్నాయి. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి

గత నెల 27వ తేదీ జరిగిన రథోత్సవంలో జనం రద్దీగా ఉండడంతో చోరీలకు పాల్పడ్డారు. ఏడు చోట్ల మహిళ మెడలోని బంగారు గొలుసులు చోరీ చేశారు. మహిళల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సిఐ గోపి ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేయగా తమిళనాడుకు చెందిన అక్కాచెల్లెళ్ల చోరీల బాగోతం బయటపడింది. బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. మీనాక్షిపై ఆరు కేసులు ఉన్నాయి. పొన్నుమణి 20 రోజుల క్రితం బెయిల్ పై విడుదలైనట్లు పోలీసులు తెలిపారు. వారం రోజులన్నీ దొంగలను గుర్తించి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు...

# పిఠాపురం లో జరిగే మహాసభ ను విజయవంతం చేయండి.

**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయబ్ కమల్**

**నంద్యాల మార్చి 6 సి కే న్యూస్ :**పిఠాపురంలో ఈనెల 14 వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్ కమల్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్ అధ్యక్షతన నంద్యాలలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్ కమల్ తో పాటు గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి నంద్యాలలోని జనసైనికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయబ్ కమల్ మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ సభకు నంద్యాల జిల్లా నుంచి వేలాదిగా జనసైనికులు, వీర మహిళలు హాజరవ్వాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో ప్రజా సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.30 ఏళ్ల పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షులు పబ్బతి రవి, జనసేన నాయకులు సందీప్,సాయి సుధా మోహన్ రెడ్డి, సంఘ జయంతి, రెడ్ రోజ్ కృష్ణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన తుంబ గిరిజనుల విన్నపములు.





**సి కే న్యూస్ :** పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం తుంబ గ్రామపంచాయతీ నందు యానాది కులం చెందిన గిరిజనలు గత నెల 21 తారీకున చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు సార్ గారి ద్వారా చిత్తూరు జిల్లా కలెక్టర్ గారికి, చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి (%ణఖీూ% ) మేడమ్ గారికి తుంబ గ్రామ పంచాయతీ పరిధిలో రిజర్వుడ్ ఫారెస్ట్ లో ఉన్న కొత్తచెరువు నందు చాపలు పట్టుకుని జీవనాధారం చేసుకొనుటకు వినతిపత్రం ఇవ్వగా %ణఖీూ% భరణి మేడం గారు స్పందించి నిన్నటి రోజున తుంబ గ్రామంలోని కొత్త చెరువు ప్రాజెక్టును సందర్శించి, గ్రామంలో ఉన్న యానాదులతో మాట్లాడి చెరువులో చేపలు పట్టు కొని జీవనం చేసుకొనుటకు అటవీ శాఖ నిబంధనలకు లోబడి గుర్తింపు కార్డులతో కూడిన అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గిరిజనులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తుంబ గ్రామ సర్పంచ్ ఉషశ్రీ, ఉప సర్పంచ్ చిరంజీవి, అటవీ శాఖ %ఖీూ% మోహన్ మురళి, బీట్ గార్డులు గణేష్, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు గురు స్వామి యాదవ్, గోవిందయ్య, గిరిబాబు, వీరప్ప, శంకర్, ఎర్రప్ప, గుర్రమ్మ, భాస్కర్, మరియు గిరిజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు.గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు.రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.

**కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు**

ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు.ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ (విభజన) కోసం 46,918 దరఖాస్తులు, కుటుంబ సభ్యుల యాడింగ్ (కార్డులో చేర్చడం) కోసం 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588 దరఖాస్తులు, అడ్రస్ మార్పు కోసం 8,263 దరఖాస్తులు, సరెండర్ కోసం 685 దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.


## కలిసి పని చేశారు...
## ఊహించనంత మెజార్టీలు సాధించారు

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమికి ఎదురనేది కనిపించడం లేదు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థులు ఊహించనంత మెజార్టీ సాధించారు. ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై రాజశేఖరం పేరాబత్తుల గెలుపొందారు. మొత్తంగా 77,461 ఓట్ల మెజారిటీ తో ఘనవిజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఆయన విజయం సాధించారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఏడు రౌండ్లు పూర్తయ్యే సరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉన్నాయి. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయినప్పటికీ విజయానికి కావాల్సిన 51 శాతం లభించడంతో విజేతగా ప్రకటించారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణరావుపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారు. వైసీపీ బరిలో నిలబడలేదు కానీ టీడీపీ అభ్యర్థుల్ని ఓడించడానికి ఇతరులకు మద్దతిచ్చింది. బహిరంగంగా పిలుపునివ్వకపోయినా ఆ పార్టీ క్యాడర్ లక్ష్మణరావు, వీర రాఘవుల కోసం పని చేశారని రాజకీయవర్గాలు చెబుతున్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించడం వెనుక.. కలసి ఉంటే కలదు విజయం అన్న కాన్సెప్ట్ ఉందని అంటున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి చీలిపోయింది. రఘువర్మకు టీడీపీ, జనసేన సపోర్టు చేశాయి. కానీ బీజేపీ మాత్రం గాదె శ్రీనివాసులనాయుడుకు సపోర్టు చేసింది. ఇక్కడ బీజేపీ మద్దతుతో పీఆర్టీయూ అభ్యర్థి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తిరుగులేని విజయాన్ని సాధించాయి. ఏ నియోజకవర్గంలో అయినా మినిమం యాభై వేలు అన్నట్లుగా మెజార్టీలు సాధించారు. ఇప్పుడు హోరాహరీగా సాగుతాయని అనుకున్న ఎన్నికల్లోనూ.. ఏకపక్ష విజయాలు లభించడంతో ఇక కూటమి పార్టీలు అలాగే ఉంటే.. ఇతర పార్టీలకు స్పేస్ ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మంచిదయిందని లేకపోతే.. అత్యల్పంగా వచ్చే ఓట్లతో మరింత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్గొనేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారుద.

# వివేకా హత్య కేసు మరో సాక్షి మృతి



వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

# అధికారుల మధ్య సమన్వయ లోపం..

## ముందుకు సాగని పనులు

విశాఖపట్నంలో అంతర్జాతీ య విద్యా సంస్థ ఏర్పాటు కోసం వైసీపీ హయంలో భూమిని కేటాయించినా వాటిని అప్పగించ పోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖలో రూ.700కోట్ల ఖరీదు చేసే భూముల్ని అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం కోసం వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించినా భూములను వారికి అప్పగించ లేదు. ఈ క్రమంలో భూకేటాయింపుతో పాటు పలు అంశాలతో మరో ఫైల్ సిద్ధం చేసి సర్క్యులేషన్‌లో పెట్టడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విశాఖపట్నంలో బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు మధురవాడ ప్రాంతంలో భూ కేటాయింపులు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు 2023 డిసెంబర్ 22న భూ యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఏపీ రెవిన్యూ శాఖ జీవో నంబర్ 606 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.గతంలోనే ఈ భూముల్ని విక్రయించాలని భావించినా పలు కారణాలతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. అప్పటికే విశాఖలో భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రభుత్వ భూముల్ని కారుచౌకగా విక్రయిస్తున్నారంటూ కోర్టు కేసులు నమోదు కావడంతో నాటి ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించిన విధివిధానాలకు అనుగుణంగా భూముల కేటాయింపు వ్యవహారం సాగింది. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని భావించి పాఠశాల ఏర్పాటుకు నిర్వాహకులకు యాజమాన్య హక్కుల్ని షరతులపై బదలాయించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో విశాఖపట్నంను రాజధాని చేయాలని చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. రాజధాని నిర్మాణంపై వివాదాలు తలెత్తడం, న్యాయస్థానాల్లో తలెత్తిన అభ్యంతరాలు నేపథ్యంలో రాజధాని తరలింపు సాధ్యపడలేదు. విశాఖకు అన్ని హంగులు ఉండాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థకు భూ కేటాయింపులు చేశారు. విశాఖపట్నం నగరాన్ని రాజధాని చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో భూ కేటాయింపులు జరిగాయి.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న 11.25 ఎకరాల భూమిని బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు చదరపు గజం రూ.65వేల చొప్పున కేటాయించాలని ప్రతిపాదించారు. 2012లో రెవిన్యూ శాఖ భూ కేటాయింపులపై ఖరారు చేసిన విధివిధానాల ఆధారంగా కలెక్టర్ ఈ ప్రతిపాదన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదన సమర్పించే సమయానికి ఆ ప్రాంతంలో భూమి మార్కెట్ ధర ఎకరా రూ. 31.46కోట్లు ఉంది.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై 2023 డిసెంబర్ 6న ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశంలో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదనల మేరకు మధురవాడలో ప్రభుత్వ భూముల యాజమాన్య హక్కుల బదలాయింపుకు షరతులతో కూడిన అమోదం లభించింది.ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ పేరిట విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సదరు భూమిని కేటాయించేందుకు కమిటీ అమోదం తెలిపింది. కమిటీ అమోదం తెలిపే సమయానికి మధురవాడలో ఉన్న భూమి ఖరీదు రూ.707కోట్లు ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి కేటాయింపుకు బదులుగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 25శాతం సీట్లను విద్యా హక్కు చట్టం కింద కేటాయించడంతో పాటు మరో 25శాతం స్థానికులకు కేటాయించాలని పేర్కొన్నారు. దీంతో పాటు 2012 నాటి జీవో నంబర్ 571కు అనుగుణంగా విధివిధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన ఉన్నత స్థాయి సమీక్షల్లో మధురవాడలో ఉన్న భూమిని రూ.11.25కోట్లకు ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించింది. రూ.31.46 కోట్ల ఖరీదు చేసే ఎకరం భూమి ధరను రూ. కోటి 25లక్షలకు తగ్గించారు.దీంతో పాటు స్థానికులకు 25శాతం సీట్లు, 25శాతం విద్యా హక్కు చట్టం కోటా అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించడం, లీజుకు ఇవ్వడం, అద్దెకు ఇవ్వడం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో సహజమైన నీటి ప్రవాహాలు ఉంటే వాటికి నష్టం లేకుండా చూడాలని, కేవలం విద్యా సంస్థ ఏర్పాటుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినా, కేటాయింపు మేరకు భూమిని వినియోగించక పోయినా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు రద్దు చేసే అధికారం ఉంటుందని, ప్రభుత్వ భూమిలో ఉన్న రోడ్లను కొనసాగించాలని పేర్కొన్నారు. 11ఎకరాల భూమిలో ఉన్న చెరువులు, కుంటలపై యాజమాన్య హక్కులు సంక్రమించవని, వాటిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిగినా ఆ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయలేదు.భూ కేటాయింపులు జరిగిన ఆర్నెల్లలోనే ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం చేసిన భూ బదలాయింపులో షరతులు ఇబ్బందికరంగా ఉండటంతో సదరు భూమిని కొనుగోలు చేయాలని విద్యా సంస్థ భావించింది. దీంతో వైసీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేటాయించిన భూముల్నివారికి అప్పగించేందుకు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఫైల్ ప్రస్తుతం వివిధ శాఖల మధ్య నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను విక్రయించడంపై టీడీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. భూముల బదలాయింపు వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో గత ప్రభుత్వం షరతులతో కూడిన యాజమాన్య హక్కుల బదలాయింపు మాత్రమే చేపట్టింది.మరోవైపు విశాఖపట్నం మధురవాడలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇప్పటికే చెల్లించడంతో ఆ భూములు వారికి అప్పగించాలని మాత్రమే స్కూల్ యాజమాన్యం కోరిందని, ఆ మేరకు ఫైల్ పెట్టినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భూమి కొనుగోలు హక్కులతో పాటు ఇతర మినహాయింపులు తాము కోరలేదని ఇంటర్నేషనల్ స్కూల్ వర్గాలు తెలిపాయి. ఏపీలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం 2017 నుంచి ప్రతిపాదనలు నడుస్తున్నాయని 2023లో భూ కేటాయింపు జరిగిందని తెలిపారు. మరోవైపు మధురవాడ భూముల వ్యవహారంపై రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వివరణ కోరినా ఆయన స్పందించలేదు.

# 4 సీట్లకు 10 మంది...

ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో ఒక స్థానం నుంచి నాగబాబు పోటీ చేస్తారని.. ఆయనకు మంత్రి పదవి ఖాయమని జోరుగా ప్రచారం జరిగింది. గతంలో చంద్రబాబు, పవన్ ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫార్మ్ చేశారు కూడా.రెండు రోజులుగా నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వట్లేదని, దాని బదులు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని కొందరు.. రాజ్యసభ ఎంపీగా పంపిస్తారని మరికొందరు ప్రచారం మొదలుపెట్టారు. ఇంకొందరు అయితే.. ఈసారి నాగబాబుకు ఎలాంటి అవకాశమే లేదని ఎత్తుకున్నారు. దీంతో జనసేనలో కంగారు కనిపించింది. కట్ చేస్తే ఈ ప్రచారానికి.. ఒక్క స్టేట్‌మెంట్‌తో పవన్ ఫుల్ స్టాప్ పెట్టేశారు. నాగబాబును అధికారికంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు.రెండురోజులుగా నాగబాబుపై రకరకాల కథనాలు వినిపించాయ్. నాగబాబుకు ఈసారి కూడా మొండిచేయే అనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. జనసేన స్టేట్‌మెంట్‌తో అన్ని రకాల ఊహాగానాలకు చెక్ పడింది. నాగబాబుకు లైన్ క్లియర్ అయింది. నిజానికి నాగబాబు గత సార్వత్రిక ఎన్నికల్లోనే అనకాపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేయాలనుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీ తీసుకుంది. సీఎం రమేశ్ కు కేటాయించింది. దీంతో నాగబాబును రాజ్యసభకు పంపిస్తారని భావించారు. అయితే అదీ కుదరలేదు. నాగబాబును ఎమ్మెల్సీగా చేసి.. కేబినెట్ లోకి తీసుకుంటామని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఇప్పుడు జరగబోయేది అదే.నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత.. మంత్రివర్గంలో

ఆయనకు చోటు కల్పించబోతున్నారని తెలుస్తోంది. ఐతే ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనేది హాట్‌టాపిక్ అవుతోంది. ఉగాది పండుగలోపు నాగబాబు.. కేబినెట్‌లోకి అడుగు పెడతారంటూ ప్రచారం జరుగుతోంది.ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడు పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.అసెంబ్లీలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూస్తే.. ఐదు స్థానాలు కూటమి పార్టీలు గెలుచుకోవడం ఖాయం. జనసేనకు ఒక స్థానం కేటాయించగా.. మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు అనేది కూడా ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది. కూటమి పార్టీల్లో ఎమ్మెల్సీ సీట్లను ఆశిస్తున్న వాళ్ల సంఖ్య భారీగానే కనిపిస్తోంది. దీంతో ఈ స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కబోతోంది. టీడీపీ ఖాతాలోనే నాలుగు చేరతాయా లేదంటే.. బీజేపీ ట్విస్ట్ ఇస్తుందా అనే ప్రచారం కూడా నడుస్తోంది.పిఠాపురంలో పవన్‌కు సీటు త్యాగం చేసిన వర్మ, మైలవరంలో వసంత కృష్ణప్రసాద్ కోసం పక్కకు జరిగిన దేవినేనితో పాటు.. రాయలసీమ నుంచి కీలక నేతలు.. సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా ఈసారి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

4 సీట్లకు టీడీపీలో 10 రెట్ల పోటీ కనిపిస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఆ నాలుగు స్థానాల్లో.. ఒకటి బీజేపీ కూడా ఆశిస్తుందనే ప్రచారం జరుగుతోంది.గతంలో రాజ్యసభ ఎంపీల వ్యవహారంలో.. రెండు టీడీపీ ఖాతాలో చేరగా.. ఒకటి బీజేపీ తీసుకుంది. ఐతే ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కమలం పార్టీ పట్టు పడుతోంది నిజమే అయితే.. టీడీపీకి మిగిలేవి మూడు స్థానాలు మాత్రమే. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయ్.కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం ఇంట్రస్టింగ్‌గా మారిన వేళ.. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కేంద్రం పెద్దలతో ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం చర్చకు వచ్చే చాన్స్ ఉందా.. అదే జరిగితే టీడీపీలో ఆశలు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏంటన్నది హాట్‌టాపిక్ అవుతోంది.

# రోజుకు రెండు తింటే దిమ్మతిరిగే లాభాలు.. అవి ఏంటంటే..

వంటిల్లు హాస్పిటల్ తో సమానం అంటారు పెద్దలు. అవును మరి... చాలా రకాల ఆరోగ్య సమస్యలకు వంటింట్లోనే మెడిసిన్ దొరుకుతుంది. లవంగాలు ప్రతి ఇంట్లోనూ ఖచ్చితంగా ఉండే మసాలా దినుసు .మంచి రుచి, వాసన మాత్రమే కాదు బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి లవంగాలు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే అనేక రోగాల బారి నుండి లవంగాలు మనలను కాపాడతాయి. అసలు లవంగాలు ఎన్ని రకాలుగా పనిచేస్తాయి? ఎన్ని అనారోగ్య సమస్యల నుంచి మనకు ఉపశమనం కలిగిస్తాయి? అలాంటి వాటిలో వంటింట్లో దొరికే లవంగంతో ఆరో గ్యానికి ఎలాంటి లాభాలో చూద్దామా!

నోటి ఆరోగ్యానికి..లవంగాలు నోటి ఆరోగ్యానికి హెల్ప్ చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల నోటి పూతలు, దంతాల వాపు, చిగురువాపు వంటి చిగుళ్ల సంబంధిత సమస్యల పరిష్కారానికి లవంగ నూనె సాయపడుతుంది.

సహజంగా రక్తశుద్ధి..లవంగాలు బ్లడ్‌ని ప్యూరిఫై చేస్తాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్స్, మన రక్తాన్ని క్లీన్, హెల్దీగా చేయడంలో హెల్ప్ చేస్తాయి. అంతేకాకుండా లవంగాల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, అనేక పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి.

జీర్ణ సమస్యలు.. కడుపులో అల్సర్‌తో బాధపడేవారికి కూడా లవంగాలు తీసుకోవడం మంచిది. లవంగాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పెప్టిక్ అల్సర్ వల్ల వచ్చే మంటను తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. ఇది నొప్పి, వాపు నుండి రిలీఫ్‌నిస్తాయి.

బరువు తగ్గడం.. లవంగాల్లో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి స్పీడ్‌గా బరువుని తగ్గిస్తాయి. ఇందులో యూజినాల్, యాంటీ ఆక్సిడెంట్, డైటరీ ఫైబర్, విటమిన్స్ ఈ, సి, కె, ఎలు ఉన్నాయి. ఇవి జీవక్రియని పెంచి, కేలరీలను వేగంగా బర్న్ చేస్తాయి. ఈ విధంగా ఇది కొవ్వుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

లవంగాల్లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. అంటే.. ఫ్లేవనాయిడ్స్, ఫెనోలిక్ గుణాలు. అలాగే విటమిన్ %జ% కూడా ఉంటుంది. ఇవి మన శరీరంలో విష వ్యర్థాలను తొలగిస్తాయి. ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి.

లవంగాల్లో యూజెనాల్ అనే తైలం ఉంటుంది. ఇది శరీరంలో వేడిని తగ్గించగలదు. కీళ్లనొప్పుల (%ూతీ్ష్రతీఊఅం%)తో బాధపడేవారు.. రెగ్యులర్‌గా లవంగాలను వాడటం వల్ల ఉపశమనం కలుగుతుంది.

యూజెనాల్ తైలం.. యాంటీసెప్టిక్‌లా పనిచేసి.. చిగుళ్లను కాపాడుతుంది. నోట్లోని రకరకాల సమస్యలను పోగొడుతుంది. హానికర బ్యాక్టీరియాను చంపేస్తుంది.

పొట్ట లోపల ఆరోగ్యంగా ఉందో లేదో మనకు తెలియదు. అందువల్ల లవంగాల వంటివి వాడితే.. అవి పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. జీర్ణరసాలు ఊరేలా చేస్తాయి. పొట్టకు లవంగాలు అన్ని రకాలుగా మేలు చేస్తాయి.

లవంగాల్లోని విటమిన్ %జ%ని అమృతంతో పోల్చుకోవచ్చు. ఎందుకంటే.. ఇది మన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. రెగ్యులర్‌గా వాడుతూ ఉంటే.. అడ్డమైన వ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

లవంగాల్లోని యాంటీఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. బీపీ ని తగ్గిస్తాయి. రక్తనాళాలు బాగా పనిచేసేలా చేస్తాయి. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

లవంగాల్లో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సమస్యలకు చెక్ పెడతాయి. దగ్గు, జలుబు, ముక్కుదిబ్బడ వంటి వాటిని తగ్గిస్తాయి. అలాగే శ్వాసనాళాల్లో గాలి తేలిగ్గా కదిలేలా చేస్తాయి.

లవంగాల్లోని యూజెనాల్ ఆయిల్.. బ్రెయిన్ కణాలకు టెన్షన్ తగ్గిస్తాయి. బ్రెయిన్ హీట్ ఎక్కకుండా చేస్తాయి. నాడీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి.

సుదూర ప్రయాణాలు చేయాల్సివచ్చినప్పుడు జేబులో కొన్ని లవంగాలు వేసుకొని వెళ్లండి. ప్రయాణం పడని వారు, వాంతులు చేసుకునే సమస్య ఉన్నవారు ఆ సమయంలో రెండు లవంగాలు నోట్లో వేసుకుంటే సరి.

లవంగాలు క్యాన్సర్ కణాలతో పోరాడుతాయి. వీటిలో ఉండే ఎల్లాజిక్ యాసిడ్ సమ్మేళనాలు క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడతాయి. శరీరంలో క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా పోరాడుతాయని పరిశోధనల్లో తేలింది.

లవంగాల్లో ఉండే యాంటీ వైరల్ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు జలుబు రాకుండా నివారిస్తాయి.

లవంగాలు వేడి నీటిలో వేసుకొని పుక్కిలిస్తే.. గొంతునొప్పి, నోటి అల్సర్లు తగ్గుముఖం పడుతాయి.

ఎముకలు బలంగా తయారవడానికి లవంగాలు తోడ్పడుతాయి. ఇందులోని మాంగనీస్ ఎముక పుష్టికి ఉపయోగపడుతుంది.

గ్యాస్, కడుపు ఉబ్బరంగా ఉండడం వంటి ఆరోగ్య సమస్యలకు లవంగం మంచి ఔషధం.

లవంగాల్లో గ్లూకోజ్? ను తగ్గించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇలా ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే.. మన ఇళ్లలో మసాలా కర్రీల్లో లవంగాల్ని బాగా వాడుతారు. రోజుకి 1 లేదా 2 లవంగాల్ని బుగ్గన పెట్టుకొని నమలడం మంచిదే. లేదంటే లవంగాల టీ తాగొచ్చు. ఐతే.. లవంగాలను మరీ ఎక్కువగా వాడకూడదు. ఎక్కువగా వాడితే కొత్త సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

## స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

## పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

## డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త



సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

### లంగ్ కేన్సర్

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

### బ్రెస్ట్ కేన్సర్

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

### ఈసోఫాజియల్ కేన్సర్

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

### ఓరల్ కేన్సర్

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

### స్టొమక్ కేన్సర్

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ద

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

## జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

## వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

## నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి



మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.


మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.

ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

# జగతి మేడం స్టన్నింగ్.. పవన్ సాంగ్ కు అలా చేస్తూ!




జ్యోతి రాయ్.. గుప్పెడంత మనసు సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. ఆ సీరియల్ లో జగతిగా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. చీరకట్టుతో అమ్మ పాత్రలో, టీచర్ పాత్రలో ఒదిగి పోయింది. ప్రస్తుతం సీరియల్ లో ఆమె పాత్ర చనిపోయింది. దీంతో ఈ అమ్మడు.. సినిమాలు, వెబ్ సిరీస్ లతో బిజీబిజీగా గడుపుతోంది. సీరియల్ లో ఎంతో పద్ధతిగా కనిపించే జ్యోతి రాయ్.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంటోంది. స్కిన్ షోతో విపరీతంగా ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. ట్రెండీ ఔట్ ఫిట్స్ లో దిగిన ఫొటోలను షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. కుర్రకారు మతులు పోగొడుతుంటోంది. డైలీ తన సోషల్ మీడియా వాల్ చెక్ చేయాలనేంతలా పోజులిస్తుంటోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. సింగిల్ పీస్ వైట్ కలర్ డ్రెస్ వేసిన ఈ అమ్మడు.. సోఫాలో కూర్చుని కొంటె చూపులతో సోషల్ మీడియాను అల్లాడిస్తోంది. చేతిలో వైన్ గ్లాస్ తో చిల్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్ లో పవన్ కల్యాణ్ సినిమాలోని ఇట్స్ టైమ్ టూ పార్టీ నౌ సాంగ్ ను యాడ్ చేసింది. నాన్ ఆల్కహాలిక్ డ్రింక్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. బాగా పార్టీ చేసుకోండి మేడం అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.ఇప్పటికే తన మొదటి భర్తతో విడాకులు తీసుకున్న జ్యోతి రాయ్.. ఇటీవల తన రెండో మ్యారేజ్ పై క్లారిటీ ఇచ్చింది. యంగ్ డైరెక్టర్ పూర్వాజ్ ను రెండో పెళ్లి చేసుకున్నట్లు పరోక్షంగా తెలిపింది. పూర్వాజ్ బర్త్ డే సందర్భంగా పెట్టిన పోస్ట్ తో పెళ్లి విషయాన్ని పంచుకుంది. ఆ సమయంలో నెటిజన్లు వారికి కంగ్రాట్స్ తెలిపారు. ఏ మాస్టర్ పీస్ సినిమాను పూర్వాజ్ తెరకెక్కిస్తుండగా.. జ్యోతి రాయ్ నటిస్తోంది. ఆ సినిమా సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. 20 ఏళ్లపాటు సీరియళ్లు చేసిన జ్యోతి రాయ్.. ప్రస్తుతం ఏ మాస్టర్ పీస్ మూవీతో పాటు నో మోర్ సీక్రెట్స్ , ప్రెట్టీ గర్ల్ అనే వెబ్ సిరీస్ లలో యాక్ట్ చేస్తోంది. అయితే ప్రెట్టీ గర్ల్ వెబ్ సిరీస్ లోని జ్యోతి రాయ్ ఫస్ట్ లుక్ ఇటీవలే విడుదలై సంచలనం సృష్టించింది. మరి జ్యోతి రాయ్ కొత్త మూవీ, వెబ్ సిరీస్ లు ఎలా ఆకట్టుకుంటాయో చూడాలి.

## అబ్బురపరిచే దుస్తుల్లో చిత్రాంగద సింగ్ స్టైలిష్ క్లిక్‌లు



## నికితా శర్మ మీ కోరికను లేవనెత్తుతుంది



# ప్రేమలు మమిత చీరలో ఎంత అందమో..!



టాలీవుడ్ లో తెలుగు హీరోయిన్స్ కంటే ఎక్కువగా ఉత్తరాది ముద్దుగుమ్మలు, మలయాళ ముద్దుగుమ్మలు ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేరళ నుంచి ఇప్పటికే ఎంతో మంది ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా పరిచయం అయ్యారు. ఎక్కువ శాతం మంది మలయాళం సినిమాలతోనే బిజీగా ఉంటే కొందరు మాత్రం తమిళం ఇంకా తెలుగు భాషల్లో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల తెలుగు ప్రేక్షకులకు కూడా అభిమాన తార అయిన ముద్దుగుమ్మ మమిత బైజు. ఈమె మలయాళ సినిమా ప్రేమలు డబ్బింగ్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. కపూర్ బ్యూటీ నుదిటన నట భూషణ్ రింగ్! ప్రేమలు తెలుగు వర్షన్ రిలీజ్ సమయంలో హైదరాబాద్ లో పలు మీడియా సమావేశాలకు హాజరు అయిన మమిత మరింత ప్రేక్షకులకు చేరువ అయ్యే ప్రయత్నం చేసింది. ప్రేమలు సినిమాలో ఈ అమ్మడు ప్రదర్శించిన నటనకు తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ కూడా ఫిదా అయ్యారు. అందుకే టాలీవుడ్ లో ఈమెను నటింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రేమలు విడుదల అయిన సమయంలోనే ఒక టాలీవుడ్ యంగ్ హీరోకు జోడీగా మమిత బైజును సంప్రదించారనే వార్తలు వచ్చాయి. %ూశ్రీంశీ =ఝుః% - ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్ ఎక్కువ స్కిన్ షో చేయకుండానే సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి చీర కట్టుతో మమిత చూపు తిప్పుకోనివ్వడం లేదు. తెలుపు రంగు చీర కట్టి అందమైన హెయిర్ డ్రెస్ తో కవ్వించే విధంగా చూస్తున్న మమిత బైజు ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న మమిత కు టాలీవుడ్ లో ఒక్క హిట్ పడితే కచ్చితంగా చిన్న హీరోల నుంచి స్టార్ హీరోల వరకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు ఇంకా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. పాలక్కారన్ ద్వారా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మలయాళ ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకుంది. ఖో ఖో సినిమా లో ఉత్తమ నటనకు గాను కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డ్ ను సైతం సొంతం చేసుకుంది. ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ చేస్తూనే సినిమాల్లో నటిస్తున్నట్లుగా ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తెలుగు, హిందీ భాషల నుంచి ఆఫర్లు వస్తే తప్పకుండా చేస్తానంటూ ఒక చిట్ చాట్ లో చెప్పుకొచ్చింది.